# పొడుపు కథలు

1. రెక్కలున్నాయి గాని పక్షిని గాను,
   చూరు పట్టుకుని వేలాడుతాను గాని గబ్బిలాన్ని కాను,
   శక్తి అందితే తిరుగుతాను,
   జనులకు ముదమును కూరుస్తాను.
   నేనెవరిని?

2. మేము (ఆంగ్ల) అక్షరములలో ప్రేమికులము.
   నేను ముందు నడిస్తే తాను నన్ననుసరిస్తుంది;
   ముందు అమె నా కోసం 'క్యూ' (Queue) కట్టింది;
   నా కలల రాణి 'క్వెస్ట్' (Quest) లో తారసపడింది;
   నా 'క్వీన్' (Queen) అయ్యింది;
   ఆమె లేకపోతే నా మనుగడే ప్రశ్నార్థకము!
   ఇంతకీ మేమెవరము?

3. వంకర టింకర 'శొ'
   వానీ తమ్ముడు 'అ'
   నల్లని గుడ్ల 'మి'
   నాలుగు కాళ్ళ 'మె'
   ఎవరు వీరు?
   (ఆధారము : ఆరోగ్య ప్రదాతలు)

4. పొట్టి వానికి పుట్టెడు అంగీలు.
   ఎవరీ పొట్టివాడు?

5. ఆకాశములో అరవైగదులు -
   గదిగదికో సిపాయి -
   సిపాయికో తుపాకి.
   ఏమిటీవింత?

6. తోకలేని పిట్ట తొంభై ఆమడలు పోవు.
   మీరు చూసారా? ఏమిటది?

సమాధానములు జూన్ 15లోగా పంపి మీ పేరును వచ్చే సంచికలో చూసుకోండి. జులై మొదటి వారములో పునర్దర్శనం.